

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### గాంధీ ఆశ్రమ అభివృద్ధికి కృషి : కలెక్టర్ ఆనంద్ :

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**ఇందుకూరుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త** పలిపాడులోని మహాత్మాగాంధీ పినాకిని ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని గాంధీ ఆశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ ఆశ్రమంలో స్వాతంత్ర్య సమరయోధురాలు పొణకా కనకమ్మ, మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశ్రమంలో నూలురాట్నంలో నూలువడికారు. అనంతరం దేశభక్తి ఉట్టిపడేలా సాగిన విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గాంధీ వేషధారణలతో విద్యార్థులు కలెక్టర్‌తో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే రెండు ఆశ్రమాలను గాంధీజీ సందర్శించారని, అందులో ఒకటి సబర్మతి ఆశ్రమం కాగా మరొకటి మన జిల్లాలోని పల్లిపాడు పినాకిని గాంధీ ఆశ్రమంగా కలెక్టర్ చెప్పారు. ఇలాంటి గొప్ప చారిత్రక ప్రాశస్త్యం గల ఆశ్రమం మన జిల్లాలో ఉండటం మనకెంతో గర్వకారణంగా కలెక్టర్ చెప్పారు. ఆశ్రమంలో చేపట్టాల్సి న పలు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టామని, త్వరలోనే నిధులు కూడా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి ఆశ్రమం అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని విద్యార్థులందరూ ఆశ్రమాన్ని సందర్శిచాలని, గాంధీజీ సిద్ధాంతాలు, జీవిత విశేషాలను, దేశ స్వాతంత్ర్యంలో గాంధీజీ ఎన్నుకున్న మార్గాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. ఆశ్రమంలో గల గ్రంథాలయాన్ని అన్ని వసతులతో అందుబాటులో తీసుకొస్తామని ఆయన చెప్పారు. నెల్లూరు సిటీలోని నగరవనం, సైన్స్ పార్క్, మ్యూజియం, పల్లిపాడు గాంధీ ఆశ్రమాన్ని అనుసంధానిస్తూ ఒక విహార యాత్రను కూడా నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ నాలుగు విద్యార్థులు సందర్శించి చారిత్రాత్మక, విజ్ఞాన విషయాలను తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ నిర్వాహకులు, గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు, పలువురు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్ముని స్ఫూర్తితో స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి

### జాతి పితకు నివాళులు అర్పించిన మేయర్,కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** జాతిపితి మహాత్మా గాంధీ స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ స్వచ్ఛ నెల్లూరు సాకారానికి నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ లు తెలిపారు. గాంధీజీ 155వ జయంతి పురస్కరించుకుని కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులు అర్పించారు మేయర్,కమీషనర్ మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని, అహింసాయుతమైన గాంధీజీ అడుగుజాడల్లోనే దేశం సమోన్నత ఖ్యాతిని పొందుతుందని వివరించారు. మహాత్ముని ఆశయాలతో రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షణ అభియాన్ కార్యక్రమం నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విస్తృతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ అధికారులు,సిబ్బందిల సమిష్టి సహకారంతో భవిష్యత్తులోకార్పొరేషన్ మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుందని ఆకాంక్షించారు. కార్పొరేటర్ షేక్ సత్తార్ బాష, నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన కాకాణి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనతో పాటు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**కందుకూరు, అక్టోబర్ 2 ,ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షులు దామల్లేశ్వరరావు మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహాలతోటి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులు మహాత్మాగాంధీ అని అన్నారు. ఆయన చూపించిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వ్యక్తి మహాత్మాగాంధీ అని అన్నారు. అలాంటి వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, మంచిరాజు మురళీమోహన్, రావులకొల్లు వెంకటేశ్వర్లు, చలంచర్ల రమణమూర్తి, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్‌కుమార్, కోట కిషోర్, కాకుమాని ప్రవీణ్ కుమార్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, చక్కా వెంకట కేశవరావు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఇస్కాల మధు, కంకణాల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేష్, నూకల సుబ్బారావు, కనుమర్లపూడి నరసింహారావు, ఇన్నమూరి శ్రీను, చీదెండ్ల కృష్ణ, కొత్త ప్రసాద్, పాలూరిప్రసాద్,మోదదుగు శ్రీను పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల బాటలో పయనిస్తూ అభివృద్ధి చేస్తున్న దగుమాటి టిడిపి నేతలు



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** మహాత్మా గాంధీ బాటలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పయనిస్తూ అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారని టిడిపి నేతలు తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి టిడిపి కార్యాలయంలో బుధవారం గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, మాజీ ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్, టిడిపి యువనేత జనిగర్ల మనోహర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. బ్రహ్మంగారు చెప్పినట్లు కావలిని కనకపట్నం దిశగా దగుమాటి పరుగులు తీయిస్తున్నారన్నారు. కావలి ప్రజలు ఎమ్మెల్యేకు అండగా వుండాలన్నారు. గాంధీజీ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా మార్గంలో అందరం పయనిద్దాం

### కిరాణా మర్చంట్స్ యువ వ్యాపారవేత్తలు



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** మహాత్మా గాంధీజీ కన్నకలలు సాకారం చేస్తూ అహింసా మార్గంలో అందరం పయనించాలని ది కావలి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బలసా ప్రసాద్ పిలుపునిచ్చారు. కావలి పట్టణ కోర్టు సెంటర్‌లో వున్న గాంధీజీ విగ్రహం వద్ద బుధవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అయితా అభిషేక్, జాయింట్ కార్యదర్శులు నేరెళ్ల సాయిమనోజ్, గాదంశెట్టి వంశీకృష్ణ. ట్రజరర్ సాయి సందీప్, జాయింట్ ట్రజరర్లు గాదంశెట్టి శ్రీకాంత్, కంకణాల భార్గవ్, కమిటీ సభ్యులు మునగనూరు తిరుపాలు, ఏల్చూరి శ్రీనివాసులు, కశెట్టి మనోజ్, నేరెళ్ల కృష్ణ, కనమర్లపూడి శరత్, దింటకుర్తి సుధాకర్, వాకా శ్రీనివాసులు, అప్పల్ అరుణ్, మద్దుల రామకృష్ణ, యిలింద్ర దీపక్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా మహాత్మునికి నివాళులు



**కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యా లయంలో సోమవారం 155వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆ మహనీయుని చిత్రపటానికి ఎంపీడీవో శ్రీహరి, పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఆ మహనీయుని బాటలో నేటి యువత పయనించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహాత్ముడు కన్న కలలు ప్రభుత్వంలో ముఖ్య మంత్రి నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. సీని యర్ అసిస్టెంట్ ముజీబ్, డ్వామా ఏపీడీ మృదుల, కార్యాలయ అధికార సిబ్బంది ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే జాతిపితకు అసలైన నివాళి

### కలెక్టర్ ఓ ఆనంద్





**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** మహాత్మాగాంధీ జయంతి స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా స్వచ్ఛతా హి సేవ ముగింపు కార్యక్రమాన్ని నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలన చేసి, పూజ్య బాపూజీ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆహుతులతో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ గత 15 రోజుల నుండి జిల్లాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ప్రజల సహకారంతో చక్కగా నిర్వహించుకున్నామన్నారు. జిల్లాలోని పదివేల ఆవాసాల్లో గుర్తించిన చెత్త, మురికి కూపాలను నాలుగువేల మంది కార్మికులు సేవలను ఉపయోగించుకుంటూ లక్ష మంది ప్రజల భాగస్వామ్యంతో శుభ్రపరిచామన్నారు. ఇందులో తమ సహాయ సహకారాలు అందించినటువంటి మున్సిపల్, పంచాయితీ రాజ్, విద్యా శాఖల సిబ్బందితో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారం అపూర్వమన్నారు. 2014లో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమైనప్పటి నుండి పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లా ఘనమైన చరిత్రను సొంతం చేసుకుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బహిరంగ బహిర్భూమికి ఆస్కారం లేకుండా టాయిలెట్స్ నిర్మాణం చేయడమే కాకుండా వాటిని ఉపయోగించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు సహకరించిన ప్రజలు, స్వచ్ఛంద సంస్థల వారికి తమ కృతజ్ఞతలన్నారు. ఇది ఒక పునాదిగా చేసుకొని భవిష్యత్తులో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలనే ఆలోచన ప్రజలందరి మనసుల్లో ఉండాలన్నారు. కేవలం పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతని భావించకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన అందరికీ ధన్యవాదాలని, ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, పరిశుభ్రతా ప్రాధాన్యం అందరూ గుర్తించాలన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అధికార వికేంద్రీకరణతో పాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ అటువంటి సంకల్పం తీసుకోవాలన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ మాట్లాడుతూ స్వాతంత్రానంతర భారతదేశంలో పరిశుభ్రత ఎంతో ముఖ్యమని గాంధీజీ కలలు గన్నారని, అటువంటి జాతిపిత స్ఫూర్తిని అందరూ అలవర్చుకోవాలన్నారు. పరిశుభ్రత అనేది ఒక జీవన విధానంగా అందరూ మార్చుకోవాలన్నారు. మన ఒంటిని, ఇంటిని, వీధిని, నగరాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తే మన జీవన శైలిలోనే మార్పు వస్తుందన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పరిశుభ్రత వాతావరణంతో మరణాలు సైతం తగ్గాయని ప్రపంచ స్థాయి సంస్థలు కూడా గుర్తించామన్నారు. గత 15 రోజులుగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ కార్మికులు తమ సేవలను విశేషంగా అందించారన్నారు. అదే విధంగా ఇటీవల జరిగిన విజయవాడ వరద సహాయ కార్యక్రమాల్లో నెల్లూరు జిల్లా నుండి 600 మంది పారిశుద్ధ్య కార్మికులు వెళ్లి తమ ఘనమైన సేవలను అందించారన్నారు. అటువంటి పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి సన్మానించుకోవడం సంతోషకరమన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో విశేష సేవలు అందించిన ఎంపిడివోలు శ్రీదర్, నగేష్ కుమారి, విజయ అలాగే ఈవోపిఆర్డీలు వీరేంద్ర, మహేశ్వరి, గోపి, శ్రీనివాస్‌లను మెమొంటోలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు. అదే విధంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, ఆరోగ్య విభాగం అధికారులను సత్కరించారు. అలాగే జిల్లాలోని పంచాయితీల్లో ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు శ్రమదాన్ అవార్డులు ప్రధానం చేశారు. చివరగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. తొలుత గాయత్రి డాన్స్ స్కూలు వారిచే గణపతి స్వాగతం, గాంధీ వేషధారణతో రఘుపతి రాఘవ రాజారాం, స్వచ్ఛతే జయతే అంటూ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు చేసిన నృత్యరూపకం, వాత్సల్య అనాధ పాఠశాల విద్యార్థుల కోలాటం, కూచిపూడి గ్రామం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన నందికేశ్వర కళాక్షేత్రం వారి నమో భారతం అంటూ చేసిన నృత్యం, గురుకృప కళాక్షేత్రం వారిచే చేసిన మహిషాసుర మర్ధిని నృత్యరూపకం అందరినీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నంత సేపు స్టేజ్ వెనుక వైపున గాంధీ వేషధారణలో ఉన్నటువంటి జడ్పిహెచ్ఎస్ స్కూల్ ఎనిమిదవ తరగతి విద్యార్థి దినేష్ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి సుస్మిత, జడ్పి సిఈవో ఖాదర్ భాషా, సర్వశిక్ష ఎపిఓ ఉషారాణి, డ్వామా, ఐసిడిఎస్ పిడిలు గంగాభవాని, హేనా సుజన్‌లతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ పి. రామకృష్ణ, సిహెచ్ రమణయ్య, పివి నర్సా రెడ్డి, శివప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ ద్వారా మంచి జీవితం : ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 2, ప్రభాతవార్త** మంచి నడవడకతో పాటు, వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా భవిష్యత్తులో మంచి జీవితం ఉంటుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నగర శివారులోని కేంద్ర కారాగారంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఎస్పీ కృష్ణకాంత్‌లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా ఎంపి పాల్గొన్నారు. జైలులో నిర్వహిస్తున్న ఖైదీల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఖైదీల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఖైదీలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా జైలులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ఒక్క రోజుకే పరిమితం కాదని, అది మన జీవితంతో భాగం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం కింద దేశ వ్యాప్తంగా 66 లక్షల మొక్కలు నాటించిందన్నారు. తప్పులు ఎవరూ కావాలని చేయరని, క్షణికావేశంలో అనుకోకుండా కొన్ని జరుగుతుంటాయన్నారు. తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగితేనే మంచి జీవితాన్ని జీవించగలరని తెలిపారు. మనం ఎదగడానికి అనేక అవకాశాలు బయట ఉన్నాయని, ఇక్కడ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. వీటి ద్వారా బయట ఉత్తమ జీవితం జీవించేందుకు అవకాశం ఉందన్నారు. అదే విధంగా సెంట్రల్ జైలులో ఖైదీల సంక్షేమం కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని, గత పాతికేళ్లగా ఖైదీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. అలాగే ప్రస్తుతం ఖైదీల సౌలభ్యం కోసం రూ. 5 లక్షల విలువైన 15 కొత్త టీవీలు అందిస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలందరూ తమకు ఆసక్తి ఉన్న ఏదో ఒక వృత్తి నేర్చుకుంటే జైలు నుంచి విడుదలైన తర్వాత స్వయంగా ఉపాధి పొందవచ్చని వివరించారు. జైలులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. శిక్షాకాలం పూర్తి అయిన తర్వాత ఖైదీలందరూ సమాజంలో తమ కుటుంబాలతో గౌరవరపదమైన జీవితాన్ని గడిపేందుకు సత్ప్రవర్తనతో జీవించాలని ఎస్పి కృష్ణకాంత్ ఆకాంక్షించారు. ఖైదీల సంక్షేమం కోసం ఎప్పుడూ కట్టుబడి ఉంటామని వ్యాఖ్యానించారు. అంతకముందు జైలు వద్దకు చేరుకున్న ఎంపికి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని జైలు సూపరింటెండెంట్ రాజారావు శాలువాతో సత్కరించారు. జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ రాజారావ్, టిడిపి నేతలు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, మురళి, ఇతర ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో ఐదేళ్ల అభివృద్ధికి పునాదులు



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో అనేక అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే అనేక కార్యక్రమాలను అమలు చేశారని, రానున్న దీపావళి రోజుల మహిళలకు ఉచిత సిలిండర్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. అబివృద్ధి లక్ష్యంగా శ్రమిస్తున్న ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమన్నారు. ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు వృద్ధులకు 7 వేలు పింఛన్ ఇచ్చి సంక్షేమంతో పాలన ప్రారంభించారన్నారు. ఇసుక దోపిడీని అరికట్టేందుకు పారదర్శకంగా ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వం రహదారుల మరమ్మతులకై ఆశించిన మేర నిధులు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం రహదారుల మరమ్మతులకై ముఖ్యమంత్రి 290 కోట్లు విడుదల చేశారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను కోవూరు ప్రజానీకం ఉపయోగించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ఈ వ్యాధి నయం అవుతుందన్నారు. ఎవరికైనా ఈ వ్యాధి నిర్ధారణ అయితే తిరుపతిలోకి సిమ్స్‌లో ఆరోగ్య శ్రీ, టీటీడీ ప్రాణదాన పథకం ద్వారా ఉచిత వైద్యసేవలు పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అందించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ నిర్మలానంద బాబా, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ గ్రామ సర్పంచ్ అమరావతి, కోవూరు సర్పంచ్ వై. విజయ, ఎంపీపీ టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,ఎపార్టీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, బల రవి, ఎం. సుధాకర్,, నాటకరాణి వెంకట్,శ్యామ్ సుందర్‌రెడ్డి, జమీర్, మసూద్,వై. వెంకటరమణమ్మ, హరి,, వెంకటేశ్వం జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్,, తదితరులు ఉన్నారు.

## మాజీ సీఎం జగన్‌తో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి భేటీ



**నెల్లూరు, అక్టోబరు2 ప్రభాత వార్త-విద్య** వైపాకా పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ,వైకాపా విద్యావి భాగం రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాజీ సిఎంను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతు రాష్ట్రంలోని 22 విభాగాలకు సంబందించి రాష్ట్ర కార్యవర్గ కమిటీలను, జిల్లా కమిటీలను , నియోజకవర్గ కమిటీలను, మండలస్థాయి కమిటీలను మూడు నెలల్లో ఏర్పాటు చేయాలని సూ చించారు. ఇందులో భాగంగా రాష్ట్ర కమిటీలను వారం రోజుల్లోగా, జిల్లా , నగర కమిటీలను ఈనెల చివరి వారం లోగా పూర్తిచేయ్యాలని, పార్టీ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అన్నీ రంగాల్లో విఫలం చెందుతున్న తరుణంలో దానిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో వైకాపా, తెలుగుదేశం ప్రభుత్వాల మద్య ఉన్న వ్యత్యాసాన్ని అందరికి తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా అనుభంద సంఘాల అభివృద్ధికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. తమ పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు అన్నీ కమిటీలను పూర్తిచేస్తామన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం



**నెల్లూరు, అక్టోబరు2 ప్రభాతవార్త- విద్య** నెల్లూరు దార్గమిట్టలో వెలిసి యున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంల నేటి నుండి నిర్వహిం చనున్న శరన్నవ రాత్రిఉత్సవాల నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందని నెల్లూరు రూ రల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక అమ్మవారి ఆలయంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకార్యలు కలుగకుండా చూడాలన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు అందరూ వారి వారిహోదాలను ఆలయం వెలుపలే వదిలివేసి సామాన్య బక్తుల్లా అమ్మవారి దర్శనం చేసుకోవాలని, తాను కూడా అలాగే చేస్తామని పేర్కొన్నారు. అన్నీ శాఖల అదికారులు సమన్వయంతో పనిచేసి ఈ ఉత్సవాలను విజయవంతం చేయ్యాలని పిలుపునిచ్చారు. విఐపి దర్శనాలకు మద్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు, రాత్రి 9 గంటల నుండి 10 గంటల వరకు ప్రత్యేక సమయం కేటాయించామన్నారు. దాతల కోసం ప్రత్యేక పేర్పాట్లు చేశామన్నారు. సామాన్య భక్తులతో అందరూ మర్యాద పూర్వకంగా మసలుకోవాలన్నారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు 60 అడుగుల రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడి ముఠా అరెస్టు



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 2, ప్రభాతవార్త** పిల్లలు దొంగతనాలు చేయడంతో పాటు దారి దోపిడిలకు పాల్పడే ముఠాను నెల్లూరు రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 4 లక్షల సొత్తును రికవరీ చేశారు. ఈ కేసు సంబంధించిన వివరాలను బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సిఐ వేణు వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు గురుపేట మండలం పల్లిపాడుకు చెందిన దివి వెంకటేష్, సంఘం మండలం కోలగట్లకు చెందిన తూపిలి గిరీష్ కుమార్, స్థానిక భగత్ సింగ్ కాలనీకి చెందిన సయ్యద్ కరీముల్లా, తమ్మిశెట్టి ఏడుకొండలు ముఠాగా ఏర్పడి ఏప్రిల్ 17వ తేదిన పల్లిపాడు ఇసుక రీచ్ నుండి అక్కడి సిబ్బంది నగదు తీసుకుని వెళ్తుండగా ఈ ముద్దాయిలు వారిని వెండించి వారి వద్ద నుండి రూ. 9.43 లక్షలు నగదు దోచుకుని వెళ్లారు. అదే విధంగా రూరల్ మండల పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు.

జిల్లాలో జరుగుతున్న వరుస చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పి కృష్ణ కాంత్ ఆదేశాలతో డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో రూరల్ ఇన్స్పెక్టర్ వేణు ఇతర సిబ్బంది కలిసి ముద్దాయిల కదలికలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో నెల్లూరు రూరల్ మండల పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి ఒక కారు, ఒక బైక్, 28 గ్రాములు బంగారు ఆభరణాలు, 75 గ్రాములు వెండి ఆభరణాలు రూ. 201000 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన లక్ష్మణరావు, ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు అల్లా బక్షు, మునికృష్ణ, శ్రీనివాసులను రూరల్ డిఎస్పి అభినందించి రివార్డులు అందజేశారు.

## ఏపిఎస్‌జిజిఓస్ అసోసియేషన్ భవనంలో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ, భారతదేశ రెండవ ప్రధాన మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నెల్లూరు ఏపిఎస్‌జిజిఓస్ అసోసియేషన్ భవనంలో జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ అహింసా శాంతియుత పోరాటంలో ఏదైనా సాధించవచ్చునని, భారతదేశానికి స్వాతంత్ర్య సాధించి, మహాత్మా గాంధీ నిరూపించారని, అహింసా అనే ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని, నేడు గాంధీ మార్గాన్ని అనుసరిస్తూ శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నారని, అందుకే ఐక్యరాజ్య సమితి గాంధీ పుట్టిన రోజు అయిన అక్టోబర్ 2వ తేదిని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించిందని, ఇది భారతీయులు అందరూ గర్వించదగిన విషయమని కొనియాడారు. భారతదేశ దివంగత ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. లాల్ బహుదూర్ శాస్త్రి నీతి, నిజాయితీ, నిరాడంబరానికి నిలుపుటద్దము లాంటి వాడని ఇద్దరు మహనీయులు పుట్టిన అక్టోబర్ 2వ తేదీ భారతీయులకు పండుగ రోజు అని ఈ సందర్భంగా వారు ఇరువురికి నివాళులు అర్పిస్తూ వారు చూపిన బాటలో వారి ఆశయాలను ముందుకు తీసుకపోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వరు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు మధు, సంయుక్త కార్యదర్శులు రామకృష్ణ, ఉపాధ్యక్షులు మధు, సంయుక్త కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఎం సహాయ నిధికి విరాళం



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి. కుమార్ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో వెలగపూడి సచివాలయంలో కలిసి వరద బాధితులకు విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి 70400 రూపాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వి కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు వి. కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. సత్యనారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో జాతిపితి జయంతి వేడుకలు



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో భారతీయ జనతాపార్టీ నగర్ అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు ఆధ్వర్యంలో జాతిపితి మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పల్నాడు జిల్లా ఇంచార్జి కొక్కిర శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత ఆశయసాధన కోసం నేటి తరం కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన కొనియాడారు. పంచాయితీలు పరిశుభ్రంగా వుండాలని స్వచ్ఛభారత్ నిధులు ఇచ్చారని అన్నారు. జాతిపితమహాత్మాగాంధీ సిద్ధాంతాలను నిలబెడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని అన్నారు. ఈసందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు వీధులు శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు చేవూరు వినయ్‌నారాయణ, సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల రామకృష్ణ,సోమలక్ష్మయ్య, గుంజి కృష్ణ, సాయి కృష్ణ, ఎస్‌సి మోర్చ నాయకులు గోళ్ల నరసింహులు, కనిసిరి శీనయ్య, మహిళా అధ్యక్షురాలు జడపల్లి రమణమ్మ, శాలిని, బిజెవైఎం మున్సిపాల్టీ నాయకులు గోలి సురేంద్ర , సందలనాగేశ్వరరావు, వేల్చూరు వెంకటసుబ్బారావు, గోదిన వంశీకృష్ణ, మావిళ్ళ శ్రీనివాసులు, ఎండ్లిల నాగేశ్వరరావు, బిజెపినాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతిపితి జయంతి వేడుకలు



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త** బుచ్చి రెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సు బ్రమణ్యం, కౌన్సిలర్ రాచూరు సత్య నారాయణ, పాస్టు ప్రెసిడెంట్ తెల్లనా కులు వెంకటేశ్వర్లు, దర్శి బాలు, సరాబునాగేశ్వరరావు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ పి మస్తాన్‌బాబు, సరాబు వెంకట నాగేశ్వరరావు, పాస్టుప్రెసిడెంట్ దర్శి బాల నరసింహరావు, పైడా రవీంద్రబాబు, తెలనాకుల వెంకటేశ్వర్లు, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో ఘనంగా గాంధీ జయంతీ వేడుకలు



**రాపూరు, అక్టోబరు2 ప్రభాత వార్త** జాతిపిత మహాత్మా గాంధి జయంతి వేడుకలను బుదవారం రాపూరు మండ లంలో ఘనంగా నిర్వహిం చారు. ఇందులో బాగంగా తహశిల్ధార్ కార్యలయంలో తహశిల్ధార్ లక్ష్మీ నరసింహం టిడిపి మండల పార్టీ ఆధ్యక్షుడుదందోలు వెంకటేశ్వర రెడ్డితో కలసి గాంధీజీ చిత్రపతానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యంపీడీఓ కార్యలయంలోకార్యలయం సీనియర్ సహాయకుడు చంద్ర శేఖర్, పోలీసు స్టేషన్‌లో సిఐ విజయ కృష్ణ,ఎస్ఐ వెంకట రాజేష్,ఇతర పోలీసు సిబ్బంది, పంచాయితీ కార్యలయంలో కార్యదర్శి శ్రీనివాస రావు, ఆగ్నిమాపక శాఖ కార్యలయంలోఆగ్నిమాపక శాఖాధికారి, సిబ్బంది, పోదుపు కార్యలయంలో కార్యలయం సిబ్బంది,విఓఎలు, గాంధీజీ చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ఆలయ డిప్యూటీ కమీషనర్‌పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు గుండూర్లు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ఇతరకార్యలయం సిబ్బంది,అర్చక స్వాములు గాంధీజీ చిత్రపతానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## రెవెన్యూ కార్యాలయంలో మహాత్మునికి ఘన నివాళి



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటా నికి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్ పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారు లు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## రాపూరు పంచాయితీలో తీవ్రమైన వీధి కుక్కల బెడద పట్టించుకోని అధికారులు



**రాపూరు, అక్టోబరు2 పభాత వార్త** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీలో వీధి కుక్కల బెడద ఎక్కువైపోయింది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నిత్యం రాపూరు పట్టణంలో ఎవరో ఒక్కరు కుక్కల దాడిలో గాయపడుతున్నారు.పట్టణంలోని అన్ని వీధులలో కుక్కలు గుంపులు,గుంపులుగా సంచరిస్తూ పాదాచారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి.దీంతో పాటు కోతులు కూడా ఎక్కువై ప్రజలపై దాదులు చేసి గాయపరుస్తున్నాయి. ఈ విషయమై ఎన్ని పర్యాయాలుపంచాయితీ అధికారులకు ఫిర్యాదులు చేసిన కుక్కలు, కోతులు, పందులను పట్టుకోని దూర ప్రాంతాలలో వదలడంచేయడం లేదని పంచాయితీలోని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయితీ ఉన్నతాధికారులు స్పందించిరాపూరులో కుక్కలు,కోతులు,పందుల నుండి ప్రజలకు రక్షణ కల్పించాల్సి న అవసరం ఎంతైనా వుంది.

## వింజమూరులో గాంధీజయంతి వేడుకలు



**వింజమూరు, అక్టోబర్2 ప్రభాతవార్త:** వింజమూరులో బుధవారం గాంధీజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వింజమూరు పంచాయతీ కార్యాలయం , తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం , సంపద కేంద్రాల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ సృజనలు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి ఆయుధాలుగా చేపట్టి గాంధీజీ బ్రిటీష్‌వారిని గడగడ లాడించిన మహావ్యక్తి అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ బ్రిటీష్‌వారికి ఎదురొడ్డి నిలిచి పోరాడిన ధైర్యశాలి అన్నారు. దేశ ప్రజలను ఐక్యం చేసి ఒక్కతాటిపై నడిపి అనేక విధానాలైన ఉద్యమాలను చేపట్టారన్నారు. సహాయ నిరాకరణ, విదేశీ వస్తు బహిష్కరణ తదితర ఉద్యమాలను నిర్వహించారన్నారు. జాతీయ నాయకులతో ముందుండి పోరాడిన యోధుడు గాంధీజీ అన్నారు. స్వాతంత్ర్యాన్ని సాధించి భారత ప్రజలకు అందించిన జాతిపితగా నిలిచాడన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, రాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**వింజమూరు, అక్టోబర్2 ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికె ఆర్ ఎస్టీకాలనీలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా డాక్టర్ మాశిలామణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మాశిలామణి రోగులకు వైద్యపరిక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈకార్యక్రమానికి సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు పట్టణంలో పేదల డాక్టర్‌గా పేరుపొందిన డాక్టర్ మాశిలామణి సుమారు 30ఏళ్ళక్రితం ప్రభుత్వ వైద్యాధికారిగా ఈప్రాంతానికి వచ్చినప్పటి నుండి విధినిర్వహణలో అలసత్వం లేకుండా ప్రతిరోజూ వైద్యశాలకు వెళుతూ పేదలకు ప్రభుత్వ వైద్యసేవలను అందించడంతోపాటు కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో అప్పట్లో ఎన్నో అవార్డులను, రివార్డులను పొందారన్నారు. అప్పటినుండి నేటివరకు పేదల పట్ల ప్రత్యేక అభిమానంతో కార్పోరేట్ వైద్యాన్ని అందిస్తూ ఎంతో మంది ప్రాణాలను రక్షించిన చిన్నపిల్లల వైద్యనిపుణులుగా వైద్యసేవలు అందించారన్నారు. గాంధీజయంతి సందర్భంగా జిబికెఆర్ ఎస్టీకాలనీలో వైద్యశిబిరం నిర్వహించి సుమారు 200మంది రోగులకు వైద్యపరిక్షలు నిర్వహించి 50వేల రూపాయల విలువైన మందులను అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కె.ప్రీతిక, మాశిలామణి వైద్యశాల సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గాంధీజీ స్ఫూర్తిదాయకుడు



**వింజమూరు, అక్టోబర్2ప్రభాతవార్త:** తరాలు మారినా నేటికీ గాంధీజీ స్ఫూర్తి దాయకుడని వింజమూరు ఎస్ఐ వీరప్ర తాప్ పేర్కొన్నారు. గాంధీజ యంతి సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యత, కరుణ స్ఫూర్తిని గాంధీజీ బోధనలు సూచిస్తాయన్నారు. అహింసా సిద్ధాంతానికి ప్రపంచ దేశాల్లో చాటిచెప్పారన్నారు. మాటలు చెప్పడం కాదు ఆచరణే కీలకమన్న ఆయన సూక్తి అన్ని వ్యవస్థలకు మార్గదర్శకసూత్రంగా పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మునికి బీజేపీ ఘన నివాళులు



**కోవూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** గాంధీ జయంతి సందర్భంగా కోవూరులోని ప్రధాన రహదారిలో ఉన్న మహాత్ముని విగ్రహానికి బుధవారం కోవూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ వెంకట రాఘవేంద్ర పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని బాటలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మండల బీజేపీ అధ్యక్షుడు సుబ్బారావు, కొడవలూరు మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, కిసాన్ మోర్చా నాయకులు చక్రవర్తి, వంశీ, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, రఘురామయ్య, పవన్ , పెంచలరెడ్డి, తదితరులు ఉన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన అమ్మవారి ఆలయాలు

**రాపూరు, అక్టోబరు2ప్రభాతవార్త** దేవి శరన్నవారాత్రి ఉత్సవాలకు రాపూరు మండలంలోని అమ్మవారి ఆలయాలు రంగు,రంగుల విద్యుత్‌దీపాలతో ముస్తాబైనాయి. ప్రధానంగా పెంచలకోనలోని శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారి ఆలయం,పోతుకోండలోని శ్రీ అంకాళపరమేశ్వరీ దేవి ఆలయం, రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం, రాపూరులోనిశ్రీ రామనాధేశ్వర స్వామి వారి ఆలయంలోని శ్రీ పర్వతవర్ధనీ అమ్మవారు,రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మఆలయం, మద్దెలమడుగు సెంటర్‌లో వున్నశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలోని శ్రీ మహాలక్ష్మీ దేవికి నవరాత్రి ఉత్సవాలుఘనంగా నిర్వహించనున్నారు.నవరాత్రి ఉత్సవాలలో తోలిరోజు వివిధ అమ్మవార్ల అలంకారాలునవరాత్రులలో తోలి రోజైన గురువారం పెంచలకోనలోని శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి సౌబాగ్య లక్ష్మీ దేవి అలంకారం,పోతుకోండలోని శ్రీ అంకాళ పరమేశ్వరీ దేవికి శ్రీ అంకాళ పరమేశ్వరీ దేవి అలంకారం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీదేవికి శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారం, రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లికి శ్రీ బాల త్రిపురాసుందరీ దేవి అలంకారం నిర్వహించనున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కార్యాలయంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతిపితి మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవాముగింపు గా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు క్లీన్ చేయడం, స్పెషల్ సానిటేషన్,పబ్లిక్‌ప్లేస్‌లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు పారిశుద్య కార్మికులు చేసే సేవ వెలకట్టలేనిదని అన్నారు.నిత్యం వారు ప్రాణాలను సైతం తెగించి పారిశుద్యం పనులు చేస్తుంటారని అన్నారు. అటువంటి వారిని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, నగర పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** కూలీలకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వారు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ గంగాభవాని అన్నారు. కోవూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలు ఎంతసేపటికీ కాలువల పనులే చేపట్టకుండా రైతుల పొలాల గట్ల వెంబడి ఈ పథకం కింద చెట్లు నాటడం, రహదారికి ఇరువైపులా మొక్కలు నాటడం , ఉద్యానవన శాఖ ద్వారా పండ్ల తోటల పెంపకం వంటి వాటిపై దృష్టి పెట్టేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పడ్ల తోటల పెంపకం చేపట్టే వారికి మూడు సంవత్సరాల్లో అయ్యే ఖర్చునే ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కూలీలను రైతులుగా మార్చేందుకే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైన్లు కూడా ఈ పథకం కింద ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ వంద రోజుల పనిదినాలను ఈ కూలీలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కూడా తప్పనిసరిగా పాటించాలన్నారు. డ్వామా ఏపీడీ మృదుల మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామాల్లో ఈ పథకం కింద చేపట్టేందుకు కొత్త పనులను గుర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం మరలా గ్రామ సభ ఏర్పాటు చేసి ఎంపిక చేసిన పనులకు గ్రామ సభ ఆమోదం తెలిపేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, వెలుగు సీసీ రాము, తదితరులు ఉన్నారు.

## పశు వైద్యుల సలహాలు సూచనలు తప్పక తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** పాడి రైతులు సొంత వైద్యం చేయకుండా పశువులకు ఏమైనా సుస్తి ఏస్తే సంబంధిత గ్రామాల్లోని పశువైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో బుధవారం లేగ దూడకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మాట్లాడుతూ ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా కృత్రిమ గర్భధారణపై అవగాహన పెంచుకుని మేలుజాతి పశు ఉత్పత్తికి తమవంతుగా సహకరించాలన్నారు. శాంతినగర్‌లో ఉన్న కోవూరు నియోజకవర్గ స్థాయి పశువైద్యశాల ప్రయోగశాలను పాడి రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. సజ్జాద్ అహ్మద్, పశు సహాయకులు ఉన్నారు.

## అహింసా మార్గంలోనే ఏదైనా సాధించవచ్చు



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చునని పూజ్య బాపూజీ నిరూపించారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని మహాత్మా గాంధీ విగ్రహానికి బుధవారం ఆయన జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా అనే ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు అయనే అన్నారు. ఈ కారణంగానే ఐక్యరాజ్యసమితి మహాత్ముని పుట్టిన రోజు అయిన అక్టోబర్ 2వ తేదిని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించారని, ఇది భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. ప్రపంచమంతా మహాత్ముని అహింసా బాటలో పయనిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో హింసాత్మక సంఘటనలు ఎక్కువ కావడం దురదృష్టకరం అన్నారు.ఈ ప్రభుత్వంలో స్థానికసంస్థల నిధులు దారిమళ్లించి వాటిని నిర్వీర్యం చేశారన్నారు. అంతుకు ముందు టీడీపీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు రామారావు, విజయ్, మురళీకృష్ణారెడ్డి, నరసింహ,కె.గోపాల్, ఎస్‌కేనాసిర్, సత్యనారాయణరెడ్డి, శివకుమార్, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, శ్రీహరి, భగవాన్, శివకృష్ణ, మురళీ, తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య సేవలు వెలకట్టలేనివి



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పరిసరాల పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో కానీ, వరదల సమయంలో కానీ పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బాధ్యతగా విధులు చేపట్టారన్నారు. వారు చేస్తున్న సేవ వెలకట్టలేనిదన్నారు. అటువంటి వారు ఒక్కరోజు గ్రామ పంచాయతీలో విధులకు రాకపోతే గ్రామంలో పారిశుధ్య ఏ విధంగా ఉంటుందో ప్రజలు ఊహించుకోవాలన్నారు. వారు చేస్తున్న కష్టం అంతా ఇంతా కాదని, అటువంటి వారికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను ఆయా గ్రామాల్లో ఉన్న నాయకులు తెలుసుకుని అవసరమైతే వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన వరదల్లో కోవూరు నియోజకవర్గం నుంచి అనేక మంది పారిశుధ్య కార్మికులు ఆ ప్రాంతాలకు వెళ్లి సేవలు చేశారని, అటువంటి వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎంపీడీవో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి శ్రీహరి, తహసీల్దార్ నిర్మలా నంద బాబా, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ గ్రామ సర్పంచ్ అమరావతి, కోవూరు సర్పంచ్ వై. విజయ, ఎంపీపీ టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,ఎపార్టీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, బల రవి, ఎం. సుధాకర్,, నాటకరాణి వెంకట్,శ్యామ్ సుందర్‌రెడ్డి, జమీర్, మసూద్,వై. వెంకటరమణమ్మ, హరి,,వెంకటేశ్వం జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్,, తదితరులు ఉన్నారు.

## వాస్తవాలను తెలియచేయాల్సిన బాధ్యత సీఎంపై ఉంది

### తిరుమలకి చేరాల్సిన నెయ్యి ట్రక్కు దిండిగల్‌కు ఎందుకు వెళ్లింది
### పథకం ప్రకారమే టెండర్లు
### 800లని 15వందలకు ఎందుకు మార్చారు
### రూ.496 నుంచి రూ.290కి పడిపోతుందా..?
### టెండరింగ్‌లలో 30 శాతం, 40శాతాలు తగ్గుతాయా..?
### కల్తీ నెయ్యి కాబట్టే తక్కవ ధర కోట్ చేశారు
### తిరుమలలో దోపిడిపై ప్రతి ఒక్కరికి ఖైదు తప్పదు
### హెచ్చరించిన ఆనం



**నెల్లూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి ప్రభుత్వాలు, ప్రజలను మోసం చేస్తుంటే వాటిని వారికి తెలియజేయాల్సి న బాధ్యత ఒక ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుపై ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ప్రజలకు జీవోలను తెలియజేయపరిచే విధంగా చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఆయన కొనియాడారు. అందులో భాగంగానే తిరుమల కూడా చంద్రబాబునాయుడు బహిర్గతం చేయడంలో ఎలాంటి తప్పులు లేదన్నారు. కాళహస్తికి తిరుపతికి మధ్య ఉన్న వైష్ణవి మిల్క్ డైరీ ఫ్యాక్టరీకి సంబంధించిన నెయ్యితో నింపిన టాంకర్ రెండో తేదీన ఏడో నెలలో సాయంత్రం 6గంటలకు బయలుదేరిన ట్యాంకర్ తిరుమలకి వెళ్లాల్సి ఉండగా దిండిగల్ ఏ ఆర్ ఫుడ్స్‌కికి వెళ్లిందని ఆయన తెలియజేశారు. తిరిగి అదే ట్రక్కు జులై 4వ తేదీ మూడు గంటల 50 నిమిషాలకు తిరుమలకి చేరుకుందన్నారు. వైష్ణవి ఫుడ్స్‌కి సంబంధించిన ట్రక్కు లేబుల్ని ఏఆర్ ఫుడ్స్ లేబుల్‌గా మార్చుకొని తిరుమలకి చేరుకుందన్నారు. ఏఆర్ ఫుడ్స్‌కి సప్లయర్స్ వైష్ణవి మిల్క్ డైరీ సంస్థ అన్నాడు. ఏఆర్ ఫుడ్స్‌కి నీ సరఫరా చేసే శక్తి లేదన్నాడు. ఒకే ట్రక్కు 2 వేబిల్స్‌తో గొడ్డు మాంసం, జంతు కళేబరాలతో తయారు చేసిన నెయ్యిని లడ్డులలో వాడి హిందువుల మనోభావాలను జగన్ అండ్‌కో దెబ్బతీశారని ధ్వజమెత్తాడు. వైవి సుబ్బారెడ్డి ఈవో ధర్మారెడ్డి భూమా కరుణాకర్‌రెడ్డిలతో పాటు జగన్‌తో సహా ముంబై తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలోని కంపెనీలతో ముందుగానే మాట్లాడుతకుని టెండర్లను పిలవడం జరిగిందని ఆనం ఆరోపించారు. 800 కిలోమీటర్లు ఉన్న నిబంధనలను వైసీపీ నాయకులు ఆయా కంపెనీలతో కుమ్మక్కై కావాలనే దీనిని వెయ్యి 5 వందల కిలోమీటర్లకు టెండర్ల నిబంధనలను మార్చాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించాడని వైవి సుబ్బారెడ్డి 2023లో మల్గంగా అనే మిల్క్ ప్రొడక్ట్ కంపెనీకి నెయ్యి కేజీ రూ.496 లకే ఆర్డర్ ఇచ్చాడని తెలిపారు. 496 రూపాయలు నుంచి రూ.296లకి ఏ విధంగా నెయ్యి ధర ని తగ్గిస్తారని దానికి సమాధానం చెప్పాలన్నారు. ఒక ఏడాదిలో 50 శాతం తగ్గితే ఈ నెయ్యి ఎక్కడి నుంచి వస్తుందోప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. నెయ్యి ధరలను తగ్గించడంలో వైవి సుబ్బారెడ్డి తప్పు చేశాడా భూమా కరుణాకర్‌రెడ్డి తప్పు చేశాడా తెలియాల్సి ఉందన్నారు. జగన్‌కి రైట్ హ్యాండ్ అయినా సుబ్బారెడ్డి రూ.496కి ఒప్పుకున్నాడని లెఫ్ట్ హ్యాండ్ అయినా కరుణాకర్‌రెడ్డి రూ.294 రూపాయలకే కేజీ నెయ్యి ధరలను పెట్టారన్నారు. నాణ్యమైన ఆవు నెయ్యి ఈ ధరకు రావడం సాధ్యమేనా అని వీళ్ళ ఇద్దరిలో ఎవరు దోపిడి చేశారు తేల్చాల్సి ఉందన్నారు. అందుకనే దీనిపై సిట్ వేయడం జరిగిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి టెండర్ కూడా రింగ్ అయిందని వెంకటరమణారెడ్డి తెలిపారు. రివర్స్ టెండర్‌లో 30 శాతం, 40 శాతం తిరుమలలో తగ్గించాడని ఇదే జగన్ పాలన అని గుర్తు చేశారు. 2008-23 వరకు ఈ మధ్యలో అనేక ధరలతో నాణ్యతలేని నెయ్యిని కొనుగోలు చేసి కోట్లాది రూపాయలు జగన్ ఈవో ధర్మారెడ్డి, చైర్మన్ సుబ్బారెడ్డి మరో మాజీ చైర్మన్ బొమ్మ కరుణాకర్‌రెడ్డిలో కోట్లాది రూపాయలు దోచుకున్నారనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఇలాంటి దోపిడిని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రజలకు తెలియచెప్పాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి దోపిడిలను ప్రజలకు తెలియజేస్తున్నాడు నెపంతో సోషల్ మీడియా వేదికగా చంద్రబాబునాయుడుపై టీడీపీపై వైసీపీ జగన్ మోహన్‌రెడ్డితో సహా బురద చల్లుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. తిరుమలలో జరిగిన ప్రతి ఒక్క అవినీతిపై విచారణ చేసి ప్రతి ఒక్కరిని జైలుకు పంపిస్తామని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించాడు.

## మహాత్మునికి ఘన నివాళులు



**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆ మహనీయుని జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి డ్వామా పీడీ గంగాభవాని పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్య రావడంతో మహాత్మా గాంధీజీ కీలకపాత్ర పోషించారన్నారు. అటువంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. గ్రామాలను స్వచ్ఛగ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో తమవంతు సహకారంఅందించాలన్నారు. డ్వామా ఏపీడీ మృదుల,ఎంపీడీవో శ్రీహరి, గ్రామ సర్పంచ్ విజయ, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, వెలుగు సీసీ రాము ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**వింజమూరు, అక్టోబర్2 ప్రభాతవార్త:** వింజమూరులోని పోస్టాఫీసు వీధి, ప్రసన్నారెడ్డినగర్‌లోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్య ప్ప స్వామి ఆలయంలో బుధవారం నుండి శరన్నవ రాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మెన్ కరకల మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. గురువారం బాలత్రిపుర సుందరీదేవి అలంకారం ఉభయకర్త లుగా ఓం నమశ్శివాయ భక్తబృందం , శుక్రవారం గాయత్రీదేవి అలంకారం ఉభయకర్తలుగా శ్రీరాఘవేంద్ర డిజిటల్‌ప్లాజా యజమాని రాఘవేంద్రరావ్ -లక్ష్మీ కుమారి, తిరుపతిరావ్-విజయలక్ష్మిలు, శనివారం అన్నపూర్ణాదేవి అలంకారం ఉభయకర్తలుగా కొంకల రామచంద్రారెడ్డి- వెంకటరమణమ్మ, శ్రీనివాసులురెడ్డి- శ్రీదేవి, ఆదివారం లలిత త్రిపురసుందరీదేవి అలంకారం ఉభయకర్తలుగా చేగు పూర్ణచంద్రరావ్-లక్ష్మీపార్వతి, సోమవారం మహచండీ దేవి అలంకారం ఉభయకర్తలుగా కొండా వెంకటసుబ్బయ్య,కొండా చినసుబ్బరాయుడు, కొండా వెంకటేశ్వర్లు, కొండా చినవెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, మంగళవారం మహాలక్ష్మీదేవి అలంకారం ఉభయకర్తలుగా సూరం వెంకటేశ్వర్లురెడ్డి-పద్మ, విష్ణువర్ధన్‌రెడ్డి -పవిత్ర, అక్కలరెడ్డి మాధవరెడ్డిలు , బుధవారం సరస్వతీదేవి అలంకారం ఉభయకర్తలుగా కరకల నాగిరెడ్డి-నాగేశ్వరమ్మ, మాలకొండారెడ్డి -రమాదేవి, గురువారం దుర్గాదేవి అలంకారం ఉభయకర్తలుగా కర్నాటి వీరారెడ్డి -శ్రీలత, రఘురాంరెడ్డి, శుక్రవారం మహిషాసురమర్ధిని అలంకారం ఉభ యకర్తలుగా గురజాల సోదరులు, శనివారం రాజరాజేశ్వరి అలంకారం ఉభయ కర్తలుగా వెలుగోటి కోటిలింగంనాయుడు - సుబ్బరత్నమ్మ కుమారులు వెలుగోటి సోదరులు. ఉభయకర్తలు ప్రతిరోజు ఉదయం 9గంటలకు, సా యంత్రం 8గం టలకు సాంప్రదాయ వస్త్రాలతో ఆలయానికి చేరుకోవాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చేబ్రోలు వసంతరావ్, సూరం వెంకటేశ్వర్లురెడ్డి, ఆలయ కార్యదర్శి కొండా సుధీర్ , వెలుగోటి కృష్ణ, ట్రెజరర్ కొంకల శ్రీనివాసులురెడ్డి , పైడాల రామిరెడ్డి, పూర్ణ , వినయ్‌రెడ్డి, శ్రీకర్ల రమేష్, సుమంత్‌రెడ్డి, మెట్టుపల్లి మురళీరెడ్డి, కడియం మురళి, జి.శ్రీనివాసులు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి



**కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా కావలి దూదేకుల వెనుకబడిన ముస్లిం సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం కావలి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె.చాంద్‌బాషా, అధ్యక్షులు షేక్ ఖలీల్, ప్రధాన కార్యదర్శి షేక్ బాషా, ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు షేక్ బాదుల్లాలు మాట్లాడారు. బ్రిటీష్ వారి దాస్య సృంకలాల నుండి భారతీయులను బంది విముక్తులు గావించి స్వేచ్ఛా, స్వాతంత్రాలు ప్రసాదించిన ప్రదాత గాంధీజీ అని తెలిపారు. గాంధీజీ హింస వద్దు, అహింస ముద్దు అని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు.గాంధీజీ భారతదేశానికి చేసిన సేవలు అమూల్యం, అసాధారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా సహ ఉపాధ్యక్షులు షేక్ కాశీమస్తాన్, మీడియా ప్రతినిధి షేక్ షాన్‌వాజ్, అహ్మద్ బాషా, మీరావలి, రఫీ, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బలో ఎనైల్ హాస్పటల్‌వారి మెగా ఉచిత వైద్యశిబిరం



**సంగం అక్టోబర్ 2 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో జాతిపితమహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని తెలుగుయువత నాయకుల ఆద్వర్యంలో ఎనైల్ హాస్పటల్ వారిచే మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మొట్టమొదట పాఠశాలలో జాతిపితి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆర్థో పెడిక్ నిపుణులు సామ్రాట్, జనరల్ ఫిజిజియన్ డాక్టర్ హరికృష్ణ, దంత వైద్య నిపుణులు డాక్టర్ జావిద్ పాల్గొని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, గుళ్ళపల్లి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు జడపల్లి దయాకర్‌గౌడ్,బాణా శ్రీనివాసులురెడ్డి, పలువుర్ని శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో నెల్లూరు పెంచల య్య, గువ్వాడి వేణుబాబు,కంచర్ల నారాయణనాయుడు,సూరాయపాళెం పవన్‌కుమార్, ఖుద్దూస్ ఖాసిం, తాళ్లూరుకిషోర్,సయ్యద్, సనావుల్లా, పఠాన్ పయాజ్, నరసింహారావు,సురేష్, గువ్వాడి చంద్రశేకర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ తదితరుల పాల్గోన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త :** సత్యం,అహింస, ఆయుధాలుగా స్వరాజ్యం సాధించిన జాతిపిత మహా త్మా గాంధీ జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ లోని సత్యాన్వేషణ ధ్యానయోగ ఆధ్యాత్మిక క్షేత్రం (యోగాసెంటర్) యోగసాధకులు జాతిపితి విగ్రహం వద్ద ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా యోగా మాష్టార్ గుబ్బా లక్ష్మీనారాయణ మాట్లాడుతు జాతిపిత మహాత్మ గాంధీ కేవలం స్వాతంత్ర ఉద్యమానికి పరిమితం కాలేదని అన్నారు. ఆయన చూపిన మార్గాలు తరతరాలకు మార్గదర్శకమని అన్నారు. అంటరాని తనాన్ని రూపు మాపాలని ఆయన పోరాటాలు చేశారని అన్నారు. అయన చూపిన అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు .ఈ కార్యక్రమంలో భాంగా జాతిపితి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యోగా మాష్టార్ లక్ష్మీనారాయణ, యోగసా ధనకులు కంతా నరసింహులు, సునీతమ్మ, గోవిందమ్మ, సుబ్బా రావు, సాయి త్రమ్మ, రాచూరు లక్ష్మీ కాంతమ్మ, దర్శి శిరిషా,గుబ్బా ధన బాగ్య లక్ష్మీ, గీతమ్మ, సునీతమ్మ, తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో పయనించాలి




**కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త :** భారతదేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని ప్రాణప్రదాత కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా బుధవారం కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ నందు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడారు. సత్యం, అహింస ఆయుధాలుగా భారతదేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడించిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్మా గాంధీ నడిచిన మార్గం మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల పిఆర్వో ఆనందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వచ్ఛత హి సేవ ముగింపు



**విడవలూరు, అక్టోబర్ 2, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మహనీయులు మహాత్మా గాంధీ జయంతి వేడుకల ముగింపులో భాగంగా స్థానిక ఎంపిడివో,పోలీస్‌స్టేషన్, ఎంఈవో, వెలుగు కార్యాల యాల పరిసర ప్రాంతాల్లో రోడ్లపై ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యవోలు సత్యం రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, హై స్కూల్ చైర్మన్ సుబ్రమణ్యం, పంచాయితీ కార్యదర్శులు ఉదయ్ కుమార్, హరిప్రసాద్, భవాని, పాల జనార్ధన్‌లు పాల్గొన్నారు.

## మర్రిపాడు పిహెచ్‌సిలో గాంధీజయంతి వేడుకలు



**మర్రిపాడు, అక్టోబర్2ప్రభాత వార్త:** మండల కేంద్రమైన మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం గాంధీజయంతి ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్ర ప టానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా , అహింసా మార్గంతో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ , స్వతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మాగాంధీ అని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం



**విడవలూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** మండలం దంపూరు గ్రామానికి కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రావడంతో స్థానిక సర్పంచ్ సురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. పంచాయితీలో కొన్ని అంశాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత గాంధీజీ జయంతి వేడుకలు



**విడవలూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా ఏదైనా సాధించవచ్చు అని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని తెలియజేశారు. అందుకే ఐక్యరాజ్య సమితి గాంధీ పుట్టిన రోజు అక్టోబర్ 2వ తేదిని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించింది. ఇది భారతీయులు అందరూ గర్వించదగిన విషయమన్నారు. భారతదేశ దివంగత ప్రధానమంత్రి స్వర్గీయ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవకు ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి, సీనియర్ అసిస్టెంట్, వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో చేతి బోరు తొలగింపు



**విడవలూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రం సచివాలయం (ఎస్సి హాస్టల్) గత కొన్ని సంవత్సరాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఈ హాస్టల్‌లో చదువుకున్నారు. అప్పటి నుండి చేతి బోరు విద్యార్థులకే కాక చుట్టు పక్కల ప్రజలకు బోరు దాహం తీర్చింది. అధికారులు మాత్రం వారికి నచ్చిన విధంగా పనులు చేయిస్తూ చేతి బోరును పూర్తిగా తొలగించి మట్టితో కప్పి వేయడంతో పలు అనుమానాలు వెళ్ళువెత్తుతున్నాయి.

## ఉప రవాణా కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఆత్మకూరు, అక్టోబర్2ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఉప రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఉప రవాణాధికారి రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా గాంధీ మనస్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతుల ఆశయాలను కొనసాగిద్దాం




**ఆత్మకూరు, అక్టోబర్2ప్రభాతవార్త:** ఆత్మకూరులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో బుధవారం మహాత్మ గాంధీ జయంతి వేడుకలను, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశస్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహోన్నతుల ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. నాజీవితమే నా సందేశం అని చాటిన మహనీయుడు గాంధీజీ అని , అహింసా మార్గంలోనే పయనించి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. గాంధీజీ ఆశయాలను , ఆలోచనలను ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వాలకు మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు. భారతదేశ రెండవ ప్రధానమంత్రిగా వ్యవహరించి నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి లాల్‌బహదూర్‌శాస్త్రి అని , దేశ స్వాతంత్ర్యంకోసం అనేక ఉద్యమాల్లో పాల్గొని పోరాడారని , స్వాతంత్ర్యం అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మరణం తర్వాత భారతదేశానికి రెండవ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఆహారకొరత రాకుండా జైజవాన్, జైకిసాన్ నినాదాలతో దేశాన్ని ఒక్కతాటిపై నడిపారన్నారు. వారి జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ ఆదిశేషయ్య, వినయ్‌కుమార్‌రెడ్డి , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలి



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీజీ అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ పిలుపునిచ్చారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని కావలి పట్టణం కోర్టు సెంటర్‌లో వున్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తటవర్తి మాట్లాడారు. స్వాతంత్ర్యం సముపార్జించడంలో గాంధీ చేసిన కృషి, సేవలు మరవలేనివన్నారు. సత్యం, అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకున్న మహోన్నతులు గాంధీజీ అన్నారు. అందరు ఆయన ఆశయాల బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం కార్యదర్శి ఓరుగంటి రామకృష్ణ, ప్రోగ్రాం కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికురాలికి డాక్టర్‌ప్రణీత్ ఆర్థికసాయం



**ఆత్మకూరు, అక్టోబర్2ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న విమలమ్మకు డాక్టర్ ప్రణీత్ ఆర్థికసహాయం అందజేశారు. రెండు నెలల క్రితం విమలమ్మ విధులు నిర్వహిస్తున్న సమయంలో జారిపడి బలమైన గాయాలు కావడంతో వైద్య చికిత్సలు పొంది ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటుంది. ఆకార్మికురాలి కుటుంబ పరిస్థితిని గమనించిన డాక్టర్ ప్రణీత్ తమ వింజం దొరసానమ్మ మెమోరియల్‌ట్రస్ట్ ద్వారా బుధవారం నిత్యావసర సరుకులతోపాటు నగదును అందజేసి ఆకుటుంబాన్ని ఆదుకున్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కుమార్, తోడేటి అశోక్, రహీం, యాసిన్, నాయబ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ట్రాక్టర్లు సీజ్

**ఆత్మకూరు, అక్టోబర్2ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై బుధవారం అధికారులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా జంగాలపల్లి బొగ్గేరు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులు సీజ్ చేశారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విగ్నేష్



**ఆత్మకూరు, అక్టోబర్2ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎస్. విగ్నేష్ అండర్19స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో విజయం సాధించి నేషనల్ పోటీలకు ఎంపికయ్యాడు. గత మూడేళ్ళుగా పోటీ పడ్డ ప్రతి సారి విజయం సాధిస్తున్న విగ్నేష్ ఆత్మకూరు పట్టణ వాసి ప్రస్తుతం ఉదయగిరి ఎంఇఒ 2గా ఉన్న తోట శ్రీనివాసులు మనుమడు. కడప జిల్లా రాజంపేటలో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ కరాటే పోటీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థితో పోటీపడి గెలుపొందాడు. రెజ్లింగ్, కరాటీల్లో మూడేళ్ళుగా తర్ఫీదు పొంది ఉత్తమ ప్రతిభకనపరచిన విగ్నేష్ అదే స్ఫూర్తితో ఈపోటీల్లో పాల్గొని జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా తోట శ్రీనివాసరావ్ విగ్నేష్‌కు కోచింగ్ ఇచ్చిన గురువు వాసును అభినందించారు.

## వాసవీ క్లబ్ ఆద్వర్యంలో జాతిపితి జయంతి వేడుకలు



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం వాసవీక్లబ్ ఆద్వర్యంలో జాతిపతి మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృక్షసంపదను వృద్ధి చేయాలని సీడ్ బాల్స్‌ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ సొల్లేటి ప్రభాకర్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కారం శెట్టి ప్రసాద్ , వాసవీక్లబ్ అద్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, సెక్రటరీ మాలే పాటి రవికు మార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు తదితరులు మొదటి బుచ్చిరె డ్డిపాళెంలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికిక పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు జాతిపిత చూపిన మార్గంలో నేటి తరంగా నడవాలని వారు కోరారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ మెంబర్లు సి.వి.ఆర్, హజరత్‌బాబు,సుబ్బారావు,సురేంద్ర,మోహన్,ఇమ్మడిశెట్టి గోవిందయ్య,శేషయ్య, మాలాకొండయ్య, తదితరులు పాల్గోన్నారు.

## తారు మిక్సింగ్ ప్లాంట్‌లో 20 తారు డబ్బాలు చోరీ



**కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రుద్రకోట సమీపాన జాతీయ రహదారి పక్కన వున్న తారు హాట్ మిక్సింగ్ ప్లాంట్ నందు 2 లక్షల 40 వేల రూపాయల విలువ కలిగిన 20 తారు డబ్బాలు చోరీకి గురయ్యాయి. ప్రకాశం జిల్లాలో జరుగుతున్న రోడ్డు నిర్మాణాల కోసం నిలువ వుంచిన 20 తారు డబ్బాలు చోరీ అయ్యాయి. ఈ విషయం తారు మిక్సింగ్ ప్లాంట్ యజమాని సోమవరం దశరథరామిరెడ్డికి తెలియగానే బుధవారం పరిశీలించి కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలను సేకరించారు. అనంతరం మిక్సింగ్ ప్లాంట్ యజమాని దశరథరామిరెడ్డి మాట్లాడుతూ తాను తారు ప్లాంట్ నిర్మించినప్పటి నుండి ఎలాంటి చోరీలు జరగలేదని మంగళవారం అర్ధరాత్రి 20 తారు డబ్బాలను దుండగులు అపహరించడం జరిగిందని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు పరిశీలించారని తెలిపారు.

## వైద్యశాలలో పెన్షన్ అందజేత

**వరికుంటపాడు, అక్టోబర్2, ప్రభాతవార్త:** నెల్లూరు కాన్సర్ ఆసుపత్రిలో చికిత్స చేయిం చుకుంటున్న మండలంలోని కాకొల్లువారిపల్లి గ్రామానికిచెందిన తురక సత్యవతి అనే లబ్ధిదారురాలుకి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం కొండ పనాయుడు వైద్యశాలకు వెళ్ళి పెన్షన్‌ను అందజేశారు.ఆమహిళ అనారోగ్యరీత్య సమస్యలతో కొట్టుమిట్టాడుతుండగ వెల్ఫేర్ అసిస్టెంట్ స్వయంగ వైద్యశాకు వెళ్ళి పెన్షన్ అందజేయడంతో అమహిళకు అండగ నిలిచారని ఆమె సంతోషం వ్యక్తం చేసింది.కొండపనాయుడు చేసిన మేలుకు ఆమెతోపాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాదిపనులు గుర్తింపుకై గ్రామసభలు




**వరికుంటపాడు, అక్టోబర్2, ప్రభాతవార్త:** మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాదామీ పదకం 2025-26 ఆర్ధికసంవత్సరానికి సంబందించిపనుల గుర్తింపుకోసం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి,వరికుంటపాడు పంచాయతీలలో గ్రామస భలు నిర్వహించారు.పెద్దిరెడ్డిపల్లిలో గ్రామ సర్పంచ్‌అరవ మహేష్ ఆద్వర్యంలో సభలు నిర్వహించారు.ముందుగ మహాత్మాగాంధి చిత్రపటానకి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సికిందర్,టిడిపి యూనిట్ ఇన్‌చార్జ నాదేండ్ల రాజేంద్ర,పీల్డ్ అసిసెంటంటు తదితరులు పాల్గొన్నారు.వరికుంటపాడులోపంచాయతి కార్యదర్వి సికిందర్ ఆద్వర్యంలో గ్రామ సభను నిర్వహించగ మండల తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్,నేతలు పొద మాధవరావు, సుంకర రాధాకృష్ణ, అంద్రశివరామిరెడ్డి,వెంగళ్‌రావు ,పీరయ్య, బొజ్జయ్య ,తదితరులు పాల్గొని మహత్ముని చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు.

## భారత్‌లో రెడ్‌క్రాస్ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ రెడ్‌క్రాస్ రక్త కేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త :** మన దేశంలో రెడ్‌క్రాస్ ఉద్యమ ప్రారంభానికి స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీజీ అని కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ ప్రాంగణంలో వున్న గాంధీజీ విగ్రహం వద్ద బుధవారం 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బెజవాడ మాట్లాడారు. 1899 నుండి 1902 వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన బోయర్ యుద్ధంలో క్షతగాత్రులకు వైద్య సేవలందించిన రెడ్‌క్రాస్ గటక బృందానికి గాంధీజీ నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే 1920లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పార్లమెంట్ యాక్ట్ ద్వారా ప్రారంభించబడిందని తెలిపారు. అందుకనే గాంధీజీ విగ్రహాన్ని రెడ్‌క్రాస్ ప్రాంగణంలో ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు పూనూరు మురళిధర్‌రెడ్డి, జమున, స్వర్ణలత, సలీంబేగ్, ప్రసాద్, కలికి సాయిపవన్‌రెడ్డి, బి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాళెం,సోమరప్పాడులలో గాలి, ఉరుముల, మెరుపుల బీభత్సం పిడుగు పాటుకు రెండు గేదెలు మృతి,నేలకొరిగిన విద్యుత్ స్థంబాలు



**జలదంకి, అక్టోబర్2, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో బుదవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు,పిడుగుపాటు బీభత్సాన్ని సృష్టించాయి. కొత్తపాళెం ,సోమవరప్పాడులలో ఉన్నపళంగ సాయంత్రంవేళ గాలి, ఉరుములు, మెరుపులతో భయానిక వాతావరణం నెలకొంది .దీంతో ప్రజలుబీతిల్లారు. ఎక్కడ పిడుగులు పడతాయోనిని పొలాల్లోని రైతులు, గొర్రెల, బర్రెల కాపరులు పరుగులు తీశారు.ఒక్కసారిగ పెద్ద శబ్దంతో ఉరమడంతో ఎక్కడో ఏదో జరిగిందని అనుమానించారు. అనుకున్నట్లుగానే సోమ వరప్పాడు పొలాలల్లో పిడుగు పడింది.దీంతో గ్రామ వాసి అంకయ్యకు చెందిన రెండు గేదెలు మృత్యువాడ పడ్డాయి.పాపం అంకయ్యకుకూడ దాని ప్రభావంతో కళ్ళు కనిపించక సొమ్మసిల్లాడట,సమీపంలోని కాపరులువచ్చి పరిచర్యలు చేయడంతో తేరుకున్నాడు.పరికించి చూడగ తన జీవనాధారమైన రెండు గేదెలు చనిపోయి కనిపించాయి.దీంతో ఆయన లబోదిబో మన్నాడు.దాదాపు 1.5లక్షలు నష్టం వాటిల్లినట్లు బావురుమన్నాడు.అలాగే కొత్తపాళెంలో టిడిపి నేత గునుపాటి వెంకటరమణారెడ్డి బిల్డింగ్‌పై పిడుగు పడింది.దీంతో భవనం స్వల్పంగ దెబ్బతినింది.అలాగే ఎసిసి,ఎస్‌టి కాలనీలకు వెళ్ళే మార్గంలో మూడు విద్యుత్ స్థంబాలు పడిపోయాయి.ఫలితంగ రెండు గ్రామాలలో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.రాత్రివేళ అందకారం నెలకొంటుందేమోనన్న భయంతో ప్రజలుఆందోళన వ్యక్తంచేస్తున్నారు.ట్రాన్‌కో అదికారులకు సమాచారమిచ్చారు గ్రామంలో నూతనంగ నిర్మించివున్న లైన్‌కు కనెక్షన్ కలిపి విద్యుత్‌ను పునరుద్ధ రించాలని వేడుకుంటున్నారు.మొత్తంమీద వర్షం పడకపోయిన వాతావరణమార్పు అందరిని ఆందోళనకు గురిచేసింది.

## జాతిపితకు ఘన నివాళి

**జలదంకి, అక్టోబర్2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగంధీ జయంతిని బుధవారం జలదంకిలో ఘనంగా జరుపుకున్నారు.స్థానిక ఎంపిడిఒ కార్యాలయలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య గాందీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.గాందీజీ ఆశయాలు ఆదర్శనీయమని కొనియాడారు.మహాత్ముని సేవలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈసందర్భంగ స్వచ్ఛతాహీ సేవాకార్యక్రమంలో ఎంపిపి పాల్గొన్నారు.కార్యాలయ సిబ్బందితో కలసి చీపురుపట్టి కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంచేశారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్చ్ ఎంపిడిఒ చంద్రశేఖరి,ఎపిఒ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమీటి నేతృత్వంలో జాతిపిత జయంతి



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాలెం నగర పాలక పంచాయితీ ఆద్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడకలను కాంగ్రెస్ కమీటి ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం జిల్లా అద్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశాలతో నిర్వహించినట్లు వారు తెలిపారు. పేదలకు పెద్దఎత్తున అల్పాహారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా జాతీపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే లాల్‌బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ అద్యక్షులు ఏటూరు శ్రీనివాసులు, నాయకులు నట్రంబాక మోహన్‌రెడ్డి, పచ్చామధు, జిల్లా మైనార్టీనాయకులు అల్లావుద్దీన్ ,జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ ఇర్ఫాన్, బషీర్, హజరత్, సివిఆర్ రాజా మల్లికార్జున,తదితరులు పాల్గోన్నారు.

## జాతిపిత ఆశయాలను సాదిద్దాం



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో జాతిపిత విగ్రహా వ్యవస్థాపక కమీటి నాయకులు జాతిపితి మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమీటి అద్యక్షులు లాయర్ ఇన్నమూరి నరసింహారావు, కనిగెల్పుల సురేష్,దర్శిబాలు, ఇనుగూరు సుబ్బారావు, ఇనుగూరు శ్రీను, మాచవరం శ్రీనివాసులు,గాదంశెట్టి సత్యం, ఊటుకూరు రాఘవేంద్రరావు, తదితరులు జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతిపిత ఆశయాలకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు.

## బీదాను సన్మానించిన డైరక్టర్ తాళ్ళస్వామి



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మాజీ టిడిపి జిల్లా అద్యక్షులు,మాజీ ఎంఎల్‌సి, జాతీయ ప్రధాన కార్యదర్శి టిడిపి సీనియర్‌నాయకులను ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరక్టర్ తాళ్ళ నరసిం హస్వా మి , జిల్లా బిసి నాయకు లు బత్తల హరికృష్ణా ,ఆశం సురేష్‌మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాకప్పి పూలమాల వేసి సన్మానించారు.ఈ సందర్భంగా బీదరవిచంద్ర తాళ్ళ స్వామి డైరక్టర్‌గాబాద్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు పాల్గోన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో జాతీయ రక్తదాన దినోత్సవం మరియు గాంధీజయంతి సందర్భంగా ఎస్ఎస్ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం మాట్లాడుతు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. రక్తదానం మరొకరికి ప్రాణ దానమని అన్నారు. సుమారు 50మంది రక్తదానం చేశారు. లయన్స్‌క్లబ్ సెక్రటరీ పి మస్తాన్‌బాబు, సరాబు వెంకట నాగేశ్వరరావు, పాస్టుప్రెసిడెంట్ దర్శి బాల నరసింహరావు, పైడా రవీంద్రబాబు, తెలనాకుల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు రాజేంద్రప్రసాద్, మురళీ, సురేష్, రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## దేశమే కాదు ప్రపంచం మొత్తం గాంధీజీని మహాత్మా అని సంబోధిస్తారు



**నెల్లూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** నగ రంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్‌టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో కలిసి గాంధీ మహా త్ముని చిత్రపటానికి నివాళులర్పించారు. అనం తరం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల మహా త్మునివిగ్రహానికి నివాళులర్పించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, అబ్దుల్ అజీజ్‌లు మాట్లాడుతూ దేశమే కాదు ప్రపంచం మొత్తం గాం ధీజీని మహాత్మా అని సంబోదిస్తారని తెలిపారు. మహాత్ములు ఏరంగంలో ఉన్న స్వార్ధం లేకుండా సమాజం కోసం కృషి చేస్తారని, ఎన్ని తరాలు గడిచిన మహాత్ములను గుర్తు చేసుకుంటూనే ఉంటామన్నారు. శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన మహాత్ములు గాంధీజీ శాంతి మార్గ పోరాటానికి మహాత్మా గాంధీ మార్గదర్శిగా దిక్సూచిగా చర్చించుకుంటున్నారు. మీడియా లేని రోజుల్లో ఒక పిలుపుతో దేశ వ్యాప్తంగా ప్రజలను కదిలించే మహాశక్తి గాంధీజీ ఎదిగాడన్నారు. ఆయన రాసిన లేఖలు ఇచ్చిన ప్రసంగాలు అందరిని ఉద్దేశపరిచి స్వాతంత్ర్య పోరాటం వైపు నడిపించాయని అన్నారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, దర్శి హరికృష్ణ, మన్నెం పెంచల నాయుడు, ఉచ్చి భువనేశ్వరి, ప్రసాద్, జాఫర్ షరీఫ్, పముజుల ప్రదీప్, శైలజ, వనజారెడ్డి, మాతంగి కృష్ణ పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర పిసిపి సభ్యులు బాలసుధాకర్ తెలిపారు. నెల్లూరు రూరల్ డైకస్ రోడ్డు సెంటర్‌లో మహాత్మా గాంధీ చిత్రపటానికి రాష్ట్ర పిసిసి వైస్ ప్రెసిడెంట్ ఉతడ వెంకట్రావు, రాష్ట్ర పిసిసి సభ్యులు బాలసుధాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో కొనసాగాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమని అన్నారు. బిజెపి పార్టీ అవలంభిస్తున్న విధానాలు ప్రజలు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. దేశంలో కులమత వర్గ ప్రాంత బేధాలు లేకుండా దేశం సుభిక్షంగా ఉండాలంటే రాహుల్ గాంధీ నేతృత్వంలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అల్లావుద్దీన్, హుస్సేన్ భాష, రెహమాన్, మహమ్మద్, మల్లికార్జున్ రెడ్డి, భాష, ఆదినారాయణ, చాన్ భాషా, సబ్బీర్ గౌస్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఒ లవన్న పాల్గొని జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతి పిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దత్తసాయి సన్నిధిలో ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త** మండలం దంపూరు గ్రామంలో దత్తసాయి 16వ వార్షికోత్సవ వేడుకలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రావడంతో దూది విజయ రాఘవన్ సాలువలతో ఘన సన్మానం చేసి ఆహ్వానించారు. స్వామి వారికి ఉదయం అభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, హోమం, పల్లకి సేవ కార్యక్రమాలు అర్చకులుచే అత్యంత వైభవంగా మంగళవాయిద్యాలు నడుమ జరిపారు. ఎమ్మెల్యే హారతి ఇస్తూ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో భక్తులు వందల సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షం పొందారు. మధ్యాహ్నం ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, శ్రీనివాసులు, స్థానిక ఎస్ఐ పి. నరేష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, తాత బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, చేవూరు రాంప్రసాద్, ఏటూరు శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

## గాంధీ ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా



**ఇందుకూరుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త** పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కన్వీనర్ కల్పనమ్మ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్తువు, పూల మాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, పూలమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆశ్రమం యొక్క చరిత్రను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్వహస్తలతో మహాత్మాగాంధీ నడయాడైనటువంటి పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం నెల్లూరు జిల్లాలో ఉండటం మనకు ఎంతో గర్వకారణం అని అదే విధంగా గాంధీ ఆశ్రమం అభివృద్ధి కోసం ఆమె కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ విచ్చేశారు. మొదటిగా మహాత్మాగాంధీ యొక్క విగ్రహానికి పట్టు వస్త్రం, పూలమాల ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టువస్త్రము, పూల మాల సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ సబర్మతిగా పిలువబడిన మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం గురించి ఎన్నో విషయాలను గతంలో నేను వచ్చి గాంధీ ఆశ్రమం యొక్క పూర్తి వివరాలను తెలుసుకున్నాను అని తెలియజేశారు. అదే విధంగా గాంధీ ఆశ్రమం యొక్క చరిత్రను మన జిల్లా వ్యాప్తంగా తెలుసుకోవాలని దీనిని ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్ని గవర్నమెంట్ స్కూల్స్ అండ్ ప్రైవేటు స్కూల్స్ విద్యార్ధులు గాంధీ ఆశ్రమం చరిత్ర తెలుసుకునే విధంగా, స్కూల్స్‌ను ఇక్కడికి తీసుకురావాల్సిందిగా ఆయన కోరారు. అదే విధంగా దీనిని గొప్ప పర్యాటక ప్రదేశంగా ఉన్నతమైన విలువలతో దీనిని నల్లి తీసేలావ్యాప్ చేయడానికి తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా గాంధీ ఆశ్రమ అభివృద్ధి కొరకు తన సాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం కృష్ణ చైతన్య విద్యార్థులు శ్రీ సాయిరాం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆదరించారు. అనంతరం శాశ్వత అన్నదాతలు డాక్టర్ ఇందిరమ్మ ఆధ్వర్యంలో భోజన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ సురేష్ నాయుడు, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ ట్రెజరర్ సురేష్ జైన్, ఆశ్రమ అడ్వైజర్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ గుణపాటి ప్రసాద్‌రెడ్డి, రవిప్రకాష్, రాజేంద్రప్రసాద్, ప్రసన్నాంజనేయులు, రంగయ్య నాయుడు, శ్రీహరిరెడ్డి, తదితర మేనేజింగ్ కమిటీ, గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు సుకుమార్‌రెడ్డి, వరిగొండ సిందూర్‌కృష్ణ, ఇందుకూరుపేట మండల తెలుగు యువతఅధ్యక్షులు తదితర నాయకులు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా తెలుగుదేశం పార్టీ



**నెల్లూరు, అక్టోబరు2 ప్రభాతవార్త-విద్య** ఆర్యవైశ్యులకు అండగా తమ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. దినెల్లూరు బులియన్ మర్చంట్ పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వృధాప్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పెన్షన్స్ పంపిణీ చేవారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతు వైకాపా ప్రభుత్వ హయాంలో వ్యాపారులు వారి వారి వ్యాపారాలు చేసుకోవాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆర్యవైశ్యులను వారు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. తమ కూటమి ప్రభుత్వంలో వ్యాపారలు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారని, అందరూ సుఖంగా జీవనం గడుపుతున్నారన్నారు. సమాజ సేవ చేయటంలో , ప్రకృతి వైపరితా ్యలు జరిగినప్పుడు సహా యక చర్యలు చేపట్టడంలో ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయమన్నారు. గత 17 సంవత్సరాలుగా 70 ఏళ్లు నిండిన వృదుద్లకు క్రమం తప్పకుండా పెన్షన్స్ పంపిణీ చేయటం సంతోషంగా ఉందన్నారు. అన్నీ దానాల్లోకెల్లా అన్నదానం చాలా గోప్పదని, ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేయటం స్ఫూర్తి దాయకమన్నారు. ఆర్యవైశ్యులకు, వారి వ్యాపారలకు ఎటు వంటి ఇబ్బందులు గురిచేసినా తాము సహించబోమన్నారు. ఆర్యవైశ్యుల సమ స్యలను తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి నారాయణతో చర్చించి పరిష్కరి స్తామన్నారు. ఇటువుంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నఈ అసోసియేషన్ మరిన్ని సంవత్సరాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కోనగళ్ల శోభన్‌బాబు, ఉపాధ్యక్షులు తిరువీధి కిషోర్, కార్యదర్శి ఫణీంద్ర కుమార్, కోశాదికారి సుబ్రహ్మణ్యం, చైర్మన్ అయితా సుబ్బరాయుడు, సభ్యులు సతీష్, కిషోర్, అమరా శివ, సురేంద్ర , తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు



**నెల్లూరు, అక్టోబరు2 ప్రభాతవార్త-విద్య** జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్, గునుకుల కిషోర్‌లు నగరంలోని స్ధానిక గాంధీబొమ్మ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అహింస అనే ఆయుదంలో దేశానికి స్వాతంత్రం తీసుకురావటంలో తీవ్ర భూమిక పోషించిన గాంధీ ఆశయ సాదనలకు యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. గాంధీ చూపిన బాటలో అందరూ పయనించి దేశ ప్రగతికి పాటుపడాలన్నారు. అనంతరం మిఠాయిలను పంయి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఈ పార్టీ నాయకులు సుందరరామిరెడ్డి, లాయర్ శ్రీరాం, కారంపూడి కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, గుర్రం కిషోర్ బాబు, చంటి ,మహేష్, వర్షన్, ఖరీం, జనసేన కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4వ తేదిన జాబ్‌మేళా

**కోవూరు, అక్టోబర్2 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 4వ తేదిన ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్ మరియు సీడాప్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ యువకులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలో బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో మంచి కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతీ యువకులు ఎస్ఎస్‌సీ, డిగ్రీ, ఐటీఐ, డిప్లమాకు సంబం ధించిన జెరాక్స్‌కాపీలు తప్పక తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 630 1529271 , 9704510793 నెంబర్లను సంప్ర దించాలన్నారు.












## సోమేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఆర్‌జెసి



**అనంతసాగరం, అక్టోబ ర్2ప్రభాతవార్త:** సోమశిల గ్రామం లోని సోమేశ్వర ఆలయాన్ని బు ధ వారం దేవాదాయ శాఖ రాయలసీమ జాయింట్ కమీషనర్, చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలిం చారు. తొలుత ఆలయ ధర్మ కర్తలు ఉప్పల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అన్న వరపు రామకృష్ణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమశిల సోమేశ్వరాలయం పునర్నిర్మాణ మ్యాప్‌ను ఆర్‌జెసి పరిశీలించారు. ప్రస్తుతం శివాలయంలో చేర్పులు, మార్పులపై ఆలయ అధికా రులతో చర్చించారు. మార్పులు , చేర్పులపై రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డితో చర్చిస్తామన్నారు. అసిస్టెంట్‌కమీషనర్ జనా ర్థన్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావ్, అసిస్టెంట్ ఇంజనీర్ మురళి, సపతి సురేంద్ర, సోమశిల ఎఒ ప్రసాద్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో చెడు ప్రభావాలను విడిచిపెట్టి మంచిగా మెలగాలి



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** సమాజంలో చెడు ప్రభావాలకు లోనుకాకుండా మంచిగా మెలగాలని కావలి అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సింహ తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కావలి సబ్ జైలులో లోక్‌అదాలత్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తి విక్రమ్‌సింహ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. గాంధీజీ చేపట్టిన అహింసా మార్గంపై ఖైదీలకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన పెంపొందించారు. సమాజంలో మంచిగా జీవించాలని ఖైదీలను కోరారు. లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, న్యాయవాదులు ఎస్.ఎక్స్.కెనడీ, కె.మనోజ్ఞ, లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, సబ్‌జైల్ సూపరింటెండెంట్ చినసుబ్బయ్య, జైలు సిబ్బంది, లోక్‌అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు.

## కావలి కోర్టు ప్రాంగణాన్ని శుభ్రం చేసిన న్యాయమూర్తులు, న్యాయవాదులు



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** గాంధీజీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్‌లో భాగంగా కావలి కోర్టు ప్రాంగణంలో బుధవారం న్యాయమూర్తులు, న్యాయవాదులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్తాచెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సుధాకర్, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సింహాలు మాట్లాడారు. పరిసరాలు ఎల్లవేళలా పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. రోగాల బారినపడకుండా పరిసరాల్ని ఎప్పుడు పరిశుభ్రంగా వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాటా సురేంద్రరెడ్డి, జయప్రకాష్, న్యాయవాదులు శేషుప్రసాద్, ఎస్.ఎక్స్.కెనడీ, వై.వెంకటేశ్వర్లు, ఐ.సాయిప్రసాద్, పి.ఎస్.మూర్తి, ఎన్.ఎస్.కిరణ్, వి.ఎల్.ఎన్.రెడ్డి, సురేష్, వై.అరుణ్‌కుమార్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్,క్యాన్సర్ పట్ల అవగాహన కలిగించేందుకు పనిచేస్తా:



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ఎయిడ్స్,క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కలిగించేందుకు వ్యాశి నివారణకు కావలసిన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని "మిస్ అండ్ మిస్టర్స్ ఇండియా ఐకానిక్ దివ -2024" నాలుగో సీజన్లో ప్లాటినం విజేత కుమారి ప్రవల్లిక నిక్కుదల తెలిపారు. తాను సెప్టెంబర్ 30వ తేదీ తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని ది పార్క్ హోటల్ లో జరిగిన గ్రాండ్ ఫినాలే లో విజయం సాధించాను అన్నారు. ఈ షో కు 'కవితా కిషోర్, రియాన్స్ శర్మ' లు షో ఆర్గపెజర్లుగా, క్యూరేటర్స్ గా వ్యవహించారు. ఈ షోకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ చేతుల మీదుగా తాను ప్రశంసా పత్రము షీల్డ్ ను అందుకున్నానన్నారు. ఎయిడ్స్,క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కోసం నిర్వహించిన ఈ పోటీలలో గెలుపొందిన అనంతరం బుధవారం నెల్లూరు కు విచ్చేసిన ప్రవల్లిక కు మంధుమిత్రులు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తాను విజయం సాధించేందుకు తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మల్లికకి, ఆర్గనైజర్లకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఎన్నో రాష్ట్రాల నుంచి ఎంతోమంది ఈ పోటీల్లో పాల్గొన్నా తనను విజయం పరించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో తాను క్యాన్సర్ నివారణకు కావలసిన కార్యక్రమాలలో పాల్గొనడం తో పాటు తను చదువుతున్న కోర్సు కూడా పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా యువత వారి ఆలోచనలను తల్లిదండ్రులతో పంచుకొని వారికి ఆలోచనలను తల్లిదండ్రులతో పంచుకొని వారికి కావలసిన రంగంలో వారు అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు. తనను ప్రోత్సహించిన మల్లిక కి, నా తల్లిదండ్రులకు తనను అభినందించిన జనసేన నేత గురుకుల కిషోర్, వీర మహిళలకు, స్థానిక కార్పొరేటర్ విజయభాస్కర్ స్థానికులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## టిడిపి కార్యాలయంలో గాంధీజయంతి వేడుకలు



**వింజమూరు, అక్టోబర్2ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ కా ర్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీచిత్రపటానికి ఎమ్మెల్యే కాకర్లసురేష్, కాకర్ల ప్రవీణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యసంగ్రామాన్ని అహింసామార్గంలో నడిపించిన మహాయోధుడన్నారు. గాంధీజీ చూపిన మార్గం అన్ని తరాలకు ఆదర్శనీయమన్నారు. వింజమూరు, కలిగిరి, కొండాపురం మండలాల టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల బాటలో అందరు పయనించాలి



**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహాత్మా గాంధీజీ ఆశయాల బాటలో అందరు పయనించాలని వైసిపి నేతలు పిలుపునిచ్చారు. వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ప్రతాప్‌రెడ్డి కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, వైసిపి నేతలు కుందుర్తి శ్రీనివాసులు, గుడ్లూరు మాల్యాద్రి, కనపర్తి రాజశేఖర్, పేరం వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, పరుసు మాల్యాద్రి, అక్కిలిగుంట మాల్యాద్రితదితరులు పాల్గొనిమాట్లాడారు. గాంధీజీ చేసిన సేవలు కొనియాడారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



**సంగం అక్టోబర్ 2 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని తహసిల్దారు కార్యాలయం ప్రాంగణంలో ఉన్న జాతిపితి విగ్రహం వద్ద ఆర్యవైశ్యప్రముఖులు జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతిపితి మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జాతిపిత చూపించిన అహింస, శాంతి, వంటి మార్గాలను అనుసరిస్తు ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని అన్నారు. ఈకార్యక్రమంలో వేమామల్లికార్జున, గునుపూడి గిరి, రామారావు, పలువురు ఆర్యవైశ్యులు ,గ్రామస్తులు పాల్గోన్నారు.

## మదిన వాచ్ గ్రూప్స్ అధినేత ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు సందర్భంగా మాదీనా వాచ్ గ్రూప్స్ అధినేత ఇంతియాజ్ ఆద్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మదీనా వాచ్ గ్రూప్స్ అధినేత ఇంతియాజ్ మాట్లాడుతూ అహింసా శాంతియుత పోరాటంలలో ఏదైనా సాధించవచ్చునని భారతదేశానికి స్వాతంత్ర్య సాధించి, మహాత్మా గాంధీ నిరూపించారని, అహింసా అనే ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని, నేడు గాంధీ మార్గాన్ని అనుసరిస్తూ శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నారని అందుకే ఐక్య రాజ్య సమితి గాంధీ పుట్టిన రోజున అయిన అక్టోబర్ 2వ తేదిన ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించిందని ఇది భారతీయులు అందరూ గర్వించదగిన విషయమని కొనియాడారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ వేడుకలు




**కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని వైకుంఠపురంలో ఎంఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు అక్కిలిగుంట ఏసుమాదిగ, చేవూరి వరప్రసాద్ మాదిగల ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 30 ఏళ్ళ పోరాటంలో ఎన్నో త్యాగాలతో వచ్చిన ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమోఘమన్నారు. మందాకృష్ణ మాదిగ నాయకత్వంలో మనం పనిచేయడం వరంగా భావించాలన్నారు. మన పిల్లలను మంచి చదువులు చదివించాలన్నారు. వారి భవిష్యత్ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా వుండాలన్నారు. నెల్లూరు జిల్లాలో గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగురాలని అందుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూరిపాక ఉదయకృష్ణ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్ల మాదిగ, ఎంఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.కొండయ్య, ఎంఎస్‌పి మహిళా ఇన్‌చార్జ్ గేరా జానకిమాల, ఎంఎస్‌పి నాయకులు చేవూరి కిరణ్, కత్తి శివయ్య, ఎంఇఎఫ్ నాయకులు జి.చంద్రశేఖర్, సి.హెచ్.చినరాముడు, ఎ.రాఘవులు, జి.కొండలరావు, మందా మహేష్‌మాదిగ, గుండెమడకలగోపాల్, వైకుంఠపురంలో మాదిగ పెద్దలు, మహిళలు, పాల్గొన్నారు.